**PCW తెలుగు దినపత్రిక**
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 306 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 30 అక్టోబర్ 2025


### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. 31 నుంచి కేటీఆర్ రోడ్‌షోలు..!




### మహా రుద్రయాగం ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు




# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

- రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్




# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

- తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు
- బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా




**పట్నా,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే మిగతా2లో...

# మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి**

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం**





**హైదరాబాద్,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మిగతా2లో...

### తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో

# ఉచిత రేషన్

**అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం**



**అమరావతి, 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. తుపాను బాధిత కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ఆదేశించింది. నిత్యావసర సరుకుల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామాజిక మిగతా2లో...

# మరో 51మంది మావోల లొంగుబాటు




# బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

- నితీశ్‌ను ముందు పెట్టి నడుపుతున్న బిజెపి
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ విమర్శలు



**పాట్నా,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** నీతీశ్ కుమార్‌ను ఎదురుగా పెట్టి బిహార్‌లో భాజపా రిమోట్ కంట్రోల్ సర్కారును నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని కేంద్రం మిగతా2లో...

# 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

**కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం**




# మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక
- మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ





**హైదరాబాద్,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరు ద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ మిగతా2లో...



# అవసరమైతే తప్ప బయటకు రావద్దు

- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు
- పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి
- అదికరులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యం లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ,

మిగతా2లో...

# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

(మొదటి పేజీ తరువాయి)

వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు.

# మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

**హైదరాబాద్,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి. కొందరు గ్రామాలు రోడ్డు మార్గం ద్వారా సంబంధాలు కోల్పోయాయి. స్థానిక ఎన్‌డీఆర్‌ఎఫ్, ÷ర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.


# అవసరమైతే తప్ప బయటకు రావద్దు

(మొదటి పేజీ తరువాయి)

అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. 31 నుంచి కేటీఆర్ రోడ్‌షోలు..!

**హైదరాబాద్,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా ఈ నెల 31 నుంచి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విస్తృత ప్రచారం చేపట్టనున్నారు. శుక్రవారం నుంచి నవంబర్ 9 వరకు పలుచోట్ల రోడ్‌షోలు చేపట్టనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన అక్టోబర్ 31న షేక్‌పేట్, నవంబర్ 1న రెహమత్ నగర్, నవంబర్ 2న యూసుఫ్‌గూడ, నవంబర్ 3న బోరబండ, నవంబర్ 4న సోమాజిగూడ, నవంబర్ 5న వెంగళరావు నగర్, నవంబర్ 6న ఎర్రగడ్డ డివిజన్లలో వరుసగా రోడ్ షోలు నిర్వహిస్తారు. నవంబర్ 8న షేక్‌పేట్, యూసుఫ్‌గూడ, రెహమత్ నగర్ డివిజన్లలో రోడ్ షో కార్యక్రమాల్లో పాల్గొంటారు. నవంబర్ 9న షేక్‌పేట్ నుంచి బోరబండ వరకు బైక్ ర్యాలీలో పాల్గొని బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం ప్రచారం నిర్వహించనున్నారు. ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్ది బీఆర్‌ఎస్ నేతలు ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్ల వద్దకు వెళుతూ ఉప ఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతను గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు చేపడుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని నేతలు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదంటూ ఓటర్ల దృష్టికి తీసుకెళ్తూ.. ప్రచారం నిర్వహిస్తున్నారు.




# బిహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే మోదీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫ్ఫర్‌పుర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు. బిహార్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఛఠ్ పూజ సందర్భంగా దిల్లీలోని యమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన ఆయన.. ఆ తర్వాత అది కృత్రిమంగా నిర్మించిందని తెలుసుకుని వెనకడుగు వేశారని రాహుల్ విమర్శించారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ ఎంతకైనా వెళ్తారంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. బిహార్ లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ఆర్జేడీ నేత, 'మహాగఠ్‌బంధన్' సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ ప్రకటించారు.

# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

(మొదటి పేజీ తరువాయి)

విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత రేషన్

(మొదటి పేజీ తరువాయి)

మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశిరచిన విధంగా అధికార యంత్రాంగం నిత్యావసరాలను సమకూర్చిందని చెప్పారు. బియ్యం 25 కేజీలు (మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు), కందిపప్పు కేజీ, పామాయిల్ ఒక లీటర్, ఉల్లిపాయలు కేజీ, బంగాళాదుంపలు కేజీ, పంచదార కేజీ చొప్పున అందిస్తారన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలను అనుసరించి ఆ శాఖ అధికార యంత్రాంగం అన్ని రేషన్ షాపులకు వీటిని చేర్చిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యావసరాలను పంపిణీకి సిద్ధంగా ఉంచారన్నారు. నిత్యావసరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి సత్య అనగాని సహాయ చర్యలను, ఆహారం, నిత్యావసరాల పంపిణీని సమన్వయం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

# మరో 51మంది మావోల లొంగుబాటు

**రాయ్‌పూర్,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్‌ఒఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్‌పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించా లన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

**హైదరాబాద్, 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య

**హైదరాబాద్,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్దరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్‌ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్‌ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్దతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్‌ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ




క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్‌ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్‌ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

---

## తీర ప్రాంతాలలో విపరీతమైన ఆదురుగాలులు

**● రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం**

**● అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు**

**విశాఖపట్టణం,అక్టోబర్29:** మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగేవరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జలమయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు



తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంథా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము, కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది. రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించాలనిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బత్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరాదని అధికారులు ప్రజలను కోరారు.మండలంలోని ప్రత్తి,వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకోరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు వాగులను అధికారులు పర్యవేక్షించి వాగులు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదని సూచించారు. వాగుల వద్ద అధికారులు పహార కాశారు. రానున్న రెండు రోజులు తుఫాను ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వద్దులు చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ప్రజలు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## వరి రైతులను నిండా ముంచేసిన తుఫాన్

**● పంటపై ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి**

**● ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్న రైతులు**



**విజయవాడ,అక్టోబర్29:**మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుంధంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంథా తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. నదీ పరీవాహక ప్రాంతాలలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అన్నారు. పునరావాస కేంద్రాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నా మన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, బుడమేరు ప్రస్తుతం కంట్రోల్లో ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మీ చెప్పారు. 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో గుంటూరు జల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు.

---

# సహకార స్ఫూర్తితోనే దేశ శ్రేయస్సు

తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ తొక్కి పెట్టడంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, దానిపై భారత రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు లేఖ రాయడం వంటివి ఇటీవల కేంద్ర%-%రాష్ట్ర సంబంధాలను మరోసారి చర్చనీయాంశం చేశాయి. ఈ వివాదాన్ని మరింత పెంచాయి. పహల్గాం ఉగ్రదాడి తరువాత దేశమంతా రాజకీయాలకు అతీతంగా, ఐక్యంగా నిలబడింది. కానీ కశ్మీర్‌లో కేంద్ర హోం మంత్రి జరిపిన సమీక్షా సమావేశానికి మాత్రం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని పిలవకపోవడం 'ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలకు మోదీ ప్రభుత్వం ఇస్తున్న విలువ'కు అద్దం పడుతోంది. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే నయా ఉదారవాద ఆర్థిక విధానాలు అమలు కావాలంటే ఏకీకృత మార్కెట్, జీఎస్టీ ఏక పన్ను వంటి కేంద్రీకృత విధానాలు అవసరం. రాష్ట్రాలు వేర్వేరు విధానాలు అవలంబించడం వీటి అమలుకు ప్రతిబంధకంగా ఉంటుంది.కేంద్రం, రాష్ట్రాలు పరస్పర విభేదాలతో కాకుండా సహకారంతో పనిచేయాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఫెడరల్ వ్యవస్థ అయినా, అమెరికా, కెనడా వంటి క్లాసికల్ ఫెడరల్ వ్యవస్థలతో పోలిస్తే భిన్న స్వభావం కలిగి ఉంది. ఇది సహకార ఫెడరలిజం అనే భావనపై ఆధారపడినా, ఆచరణలో కేంద్రాధిపత్యంగా మారింది. ఈ కారణంగా కాలక్రమంలో కేంద్ర%-%రాష్ట్ర సంబంధాల్లో విభేదాలు, వివాదాలు, ఆర్థిక అసమానతలు, గవర్నర్ల రాజకీయ పాత్ర వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.నేడు రాష్ట్రాల అభివృద్ధి ప్రాధాన్యాలకు విరుద్ధంగా మోదీ ప్రభుత్వం తన విధానాలను అమలు చేస్తోంది. రాష్ట్రాలను సంప్రదించకుండానే వాటి పరిధిలోని సహకార రంగం, ఉమ్మడి జాబితాలోని విద్య, వైద్యం వంటి రంగాలలో ఏకపక్ష నిర్ణయాలు చేస్తోంది. అంతర్ రాష్ట్ర మండలి అటకెక్కింది. ప్లానింగ్ కమిషన్ రద్దయి, దాని స్థానంలోని నీతీ ఆయోగ్ పూర్తిగా ఏకపక్ష సంస్థగా రూపుదిద్దుకుంది.రాష్ట్ర ప్రభుత్వాలు నడిపే పథకాలకు కేంద్ర నిధులు నిలిపివేయడం లేదా రాజకీయ ప్రేరణతో ఆలస్యం చేయడం వంటివి సాధారణమయ్యాయి. రాజ్యాంగంలోని ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులు, నీతీ ఆయోగ్ సాయంతో వచ్చే నిధుల పంపిణీ పక్షపాత ధోరణితో ఉన్నాయి. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు తాము ఎక్కువ పన్ను వసూలు చేస్తున్నా, తమకు కేంద్రం నుంచి తక్కువ




నిధులు వస్తున్నాయని విమర్శిస్తున్నాయి. రాష్ట్రాల అధికారాలను నామమాత్రం చేసి, మోదీ ప్రభుత్వం పెత్తనం చెలాయిస్తోంది. ఫైనాన్స్ కమిషన్ ప్రతి అయిదేళ్లకోసారి కేంద్ర%-%రాష్ట్ర ఆదాయాన్ని పంచుతుంది. జనాభా ఆధారంగా దీనిని పంచడంతో, జనాభా నియంత్రణ పటిష్ఠంగా పాటించిన తమకు నష్టం జరుగుతోందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలు వంటి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలలో రాష్ట్రాల వాటాను మోదీ ప్రభుత్వం ఏకపక్షంగా పెంచడం వల్ల పేద రాష్ట్రాలకు భారమవుతోంది. జీఎస్టీ పరిహారం నిలిపివేయడం కూడా రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యంపై ప్రభావం చూపుతోంది. ఈడీ, సీబీఐ, ఐటీ, ఎన్‌ఐఏ వంటి కేంద్ర సంస్థలు రాష్ట్ర అనుమతి లేకుండా దర్యాప్తులు, అరెస్టులు చేయడం ద్వారా రాజకీయ దుర్వినియోగం జరుగుతోంది. గవర్నర్ పదవిని రాజ్యాంగం 'రాష్ట్ర నామమాత్ర ప్రధాన అధికారి'గా పేర్కొన్నప్పటికీ, వాస్తవంలో అది కేంద్రానికి అనుబంధమైన రాజకీయ సాధనంగా మారింది. కేంద్రం నియమించిన గవర్నర్, చాలాసార్లు ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలతో విభేదిస్తూ పనిచేస్తున్నారు. బిల్లులను దీర్ఘకాలం అడ్డుకోవడం, సభలో మెజారిటీ నిరూపణపై జోక్యం, ప్రభుత్వం ఏర్పాటు, రద్దు విషయాల్లో రాజకీయ ప్రభావం వంటి వివాదాస్పద నిర్ణయాలకు గవర్నర్లు కేంద్రంగా మారారు. ఇటీవల తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో ఇటువంటి ఉదాహరణలు కనిపించాయి.రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండేలా గవర్నర్లను నియమించాలని, రాజకీయ నియామకాలు తగ్గించాలని 1983లో సర్కారియా కమిషన్ సిఫార్సు చేసింది. కానీ అవి ఆచరణలోకి రాలేదు. తరువాత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మదన్ మోహన్ పుంచీ సారథ్యంలో ఏర్పడిన కమిషన్ 2010లో నివేదిక సమర్పించింది. ఈ నివేదికలో దాదాపు 273 సిఫార్సులు చేసింది. నేటి సమస్యకు అవి పరిష్కారం చూపుతాయి.ఆ సిఫార్సుల ప్రకారం... గవర్నర్ నియామకానికి, సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనను కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలి.

# ఏటూరునాగారం గ్రామీణ ప్రాంతాల ప్రజల అభివృద్ధి కోసం నూతన సీసీ రోడ్ల మంజూరు

## కృషి చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు మరియు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ బృందం





**ములుగు జిల్లా, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అభివృద్ధి చేస్తున్న మంత్రి సీతక్క గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపి సంబరాలు జరుపుకున్న ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ బృందం...మంత్రి సీతక్క గారి సేవలు, కృషి గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయి...రవాణా ద్వారా ఆర్థిక, వ్యాపార వాణిజ్య, సామాజిక సమైక్యత, రవాణా సౌకర్యం, ప్రజలకు ప్రయాణం సులభంగా అవుతుంది.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోడ్స్ సదుపాయం కల్పించిన మంత్రి సీతక్క గారికి కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్తులు... ఏటూరునాగారం మండలానికి ఎనిమిది కోట్ల ఐదు లక్షలు జనరల్ ఫండ్ 805 లక్షలు, 161 సీసీ రోడ్లు) నిధులు మంజూరు...రాష్ట్ర ప్రభుత్వం వరుస ఉద్యోగ నోటిఫికేషన్ లతో నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుంది...జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచనలమేరకు,మండల అధ్యక్షుడు చిటమట రఘు గారి ఆధ్వర్యంలో...ఏటూరునాగారం బస్టాండ్ సమీపంలో క్షిరాభిషేకం కార్యక్రమము నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మాజీ జడ్పీటీసీ %డ%జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు ఎండీ వాలియాభి-సలీం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ,శివాలయం చైర్మన్ మాడుగురి ప్రసాద్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్ కుమార్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గికూరు భాగ్య,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాధికా,మండల మహిళా అధ్యక్షురాలు అరుణ, కొమరం లక్ష్మీకాంత, బంటు ఉదయ, పోలిశెట్టి అనసూర్య, మంజుల, లక్ష్మి, మానస, మండల యూత్ ఉపాధ్యక్షులు %ం%ం% ముస్తఫా, సర్వ సాయి,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, గణేష్,చంటి,తిప్పనపెల్లి రవీందర్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తరుణ్,పోలబోయిన గోపాల్,మాజీ టౌన్ అధ్యక్షులు తాళ్లపెల్లి నరేందర్,టౌన్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాంలాల్,కూరపాటి వేణు,శివాలయం డైరెక్టర్ దుర్గం కొమరయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు కుక్కల రాములు,గ్రామ కమిటీ అధ్యక్షుడు బూసాని నరేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్రారెడ్డి రాజశేఖరరెడ్డి,ఈసం హరికృష్ణ,ఠాగూర్,చంటి,జిమిడ కళ్యాణ్,దుర్గం అర్జున్,వావిలాల సుదర్శన్,సాంబ,చెన్నం ఎల్లయ్య, యాదగిరి, సిద్దబోయిన ప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# మొంథా తుపాన్ ప్రభావం

**● ఏటూరునాగారం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి**

**ములుగు జిల్లా, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంపై విస్తరిస్తున్న మొంథా తుపాన్ తీవ్ర ప్రభావం దృష్ట్యా, ఏటూరునాగారం మండల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు గారు విజ్ఞప్తి చేశారు. ఈ తుపాన్ ప్రభావంతో ఇవాళ (బుధవారం), రేపు (గురువారం) భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం తెలిపిన సమాచారం ప్రకారం, మొంథా తుపాన్ ఈ రాత్రి సమయానికి తీరాన్ని దాటే అవకాశముంది. తీరానికి చేరిన తరువాత ఈ తుపాన్ ప్రభావం తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలపై తీవ్ర వర్షాలు, బలమైన ఈదురుగాలుల రూపంలో కనిపించనుంది. ఈ నేపథ్యంలో మండల ప్రజలందరూ, ముఖ్యంగా రైతులు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చిటమట రఘు గారు సూచించారు. రైతులు తమ పంటలను బహిరంగ ప్రదేశాల్లో నిల్వ చేయకుండా, సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని కోరారు. పంటను రక్షించుకోవడమే కాకుండా, నిల్వ ఉంచిన ధాన్యం లేదా పత్తి తడవకుండా జాగ్రత్త పడాలని సూచించారు. తుఫాను సమయంలో పుకార్లు నమ్మకూడదు, వదంతులు వ్యాప్తి చేయరాదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారుల నుంచి, వాతావరణ శాఖ నుంచి వచ్చే అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని తెలిపారు. భారీ వర్షాలు, గాలులు వీస్తున్న సమయంలో ఇంట్లో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. టీవీ, ఫ్రిజ్, కంప్యూటర్, మిక్సీ వంటి ఎలక్ట్రానిక్ పరికరాల కనెక్షన్లు ప్లగ్ నుంచి తీసేయాలని, అలాగే గ్యాస్ కనెక్షన్ కూడా తాత్కాలికంగా తీసివేయాలని సూచించారు. **తుఫాన్ సమయంలో పాటించాల్సిన సూచనలు:** 1. ఇంట్లో అవసరమైన ఎమర్జెన్సీ కిట్ (టార్చ్, బ్యాటరీలు, మందులు, తాగునీరు, డ్రై ఫుడ్, మొబైల్ చార్జింగ్ బ్యాంక్ మొదలైనవి) సిద్ధంగా ఉంచుకోవాలి. 2. పాత, శిథిల భవనాలు, విద్యుత్ స్తంభాలు, పెద్ద చెట్ల కింద నిలబడి ఉండకూడదు. 3. వర్షం తీవ్రంగా ఉన్నప్పుడు లేదా విద్యుత్ తీగలు తెగిపడి ఉంటే ఆ ప్రాంతాల నుంచి దూరంగా ఉండాలి. 4. అధికారులు ఇచ్చే సూచనల మేరకు అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలి. 5. పశువులు, పెంపుడు జంతువుల విషయంలోనూ ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. వాటిని కూడా సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలి. చిటమట రఘు గారు మాట్లాడుతూ, "ప్రజల ప్రాణాలు, ఆస్తులు విలువైనవి. తుఫాన్ సమయంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. ఎవరికైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తక్షణమే స్థానిక అధికారులు లేదా పోలీస్ విభాగానికి సమాచారమివ్వాలి" అని అన్నారు. అలాగే మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా ప్రజల మధ్యకు వెళ్లి, తుఫాన్ సమయంలో వారికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు వంటి వారిని ప్రత్యేకంగా గమనించి సురక్షిత ప్రదేశాలకు చేర్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. చివరగా ఆయన ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తూ, "తుఫాన్ ప్రభావం తగ్గేవరకు జాగ్రత్తగా ఉండండి, భయపడకండి, కానీ నిర్లక్ష్యం చేయకండి" అని సూచించారు.



# మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**● ఏటూరునాగారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు అన్నమయ్య విజ్ఞప్తి**

**ములుగు జిల్లా, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొందా తుఫాన్ ప్రభావంతో ములుగు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు అన్నమయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అతను మాట్లాడుతూ, "వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలి లేదా ముందుగానే సమీప పునరావాస కేంద్రాలకు తరలిపోవాలి," అని సూచించారు. మత్స్యకారులు ప్రాణాలను పణంగా పెట్టి సముద్రం లేదా నదుల్లో చేపల వేటకు వెళ్లకూడదని, బలమైన గాలులు వీచే సమయంలో బయటకు రాకూడదని ఆయన హెచ్చరించారు. అలాగే విద్యుత్ తీగలు తెగిపోయినట్లయితే వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, ఇంట్లో ఉన్న ప్రధాన విద్యుత్ స్విచ్‌ను ఆఫ్ చేయాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లపై, వంతెనలపై ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని గుర్తు చేశారు.



# మొంథా తుఫాన్ ప్రభావం

**- రైతులకు భారీ నష్టం, ప్రభుత్వం వెంటనే స్పందించాలి: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



**ములుగు జిల్లా, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తృతంగా కురుస్తుండగా, రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రభుత్వాన్ని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ "అకాల వర్షాలతో రైతన్నకు తీరని నష్టం జరిగింది. యూరియా కొరత, రైతుబంధు ఆలస్యం, ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నీ కలిసి అన్నదాతను నిండా ముంచుతున్నాయి. చేతికొచ్చిన పంటలు నీటమునిగి, ఎన్నో ఆశలతో సాగుచేసిన పంటలు నేలపాలవుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. అతను పేర్కొన్నదేమిటంటే ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు పత్తి, వరి, మొక్కజొన్న, మిరప వంటి ప్రధాన పంటలను తీవ్రంగా దెబ్బతీశాయి. కోతకు సిద్ధంగా ఉన్న పంటలు వర్షాల వలన రంగు మారి నేలకువాలిపోతున్నాయి, కొన్ని చోట్ల మొలకెత్తుతున్నాయి .రైతులు అప్పులు చేసి పంట సాగు చేసినా, వర్షాలు మరియు ప్రభుత్వాల నిర్లక్ష్యం రెండు తలల కత్తిలా మారాయి.


# మహా రుద్రయాగం ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**పరకాల, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని పశువుల సంత ప్రాంగణంలో నవంబర్ 3న జరగబోయే మహా రుద్రయాగం ఏర్పాట్లను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, ఆర్డీవో, పరకాల సిఐ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు దేవాలయ నిర్వాహకులతో సమావేశమై యాగశాల, భక్తుల సౌకర్యాలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ నియంత్రణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. భక్తుల రాకపోకలు సులభంగా జరిగేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ, మహా రుద్రయాగం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమం పరకాల పట్టణానికి ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. భక్తులందరూ శాంతియుత వాతావరణంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# కుక్కల సమస్యతో ప్రజలు ఇబ్బందులు

**● అధికారులు చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**




**ములుగు జిల్లా, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కలు విపరీతంగా పెరిగి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. రోడ్ల మీద గుంపులుగా తిరుగుతున్న కుక్కలు చిన్నపిల్లలను, వృద్ధులను, మహిళలను తరచూ వేధిస్తున్నాయి. చాలా చోట్ల పిల్లలు స్కూల్‌కి వెళ్లేటపుడు భయంతో తల్లిదండ్రులు వెంట తీసుకెళ్తున్నారు. రాత్రివేళల్లో బయటకు వెళ్ళే వారిపై కూడా ఈ కుక్కలు దాడి చేస్తున్నాయన్న ఫిర్యాదులు వస్తున్నాయి. గ్రామ ప్రజలు చెబుతున్నదేమిటంటే ం పంచాయతీ అధికారులు, సిబ్బంది ఈ సమస్యను పట్టించుకోకపోవడం వల్ల కుక్కల సంఖ్య నియంత్రణలో లేకుండా పోయిందని. కుక్కలు చెత్త గుట్టల వద్ద తిండి కోసం చేరుతుండడంతో గ్రామాలు అస్వచ్ఛంగా మారుతున్నాయని, దీని వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. "రోజూ రోడ్డు మీద కుక్కలు తిరుగుతూ పిల్లల్ని భయపెడుతున్నాయి. కొన్నిసార్లు కరుస్తాయేమోనన్న భయంతో బయటికి పంపడానికి కూడా భయపడుతున్నాం" అని గ్రామస్తులు పేర్కొన్నారు. అలాగే కొన్నిచోట్ల రాత్రివేళల్లో కుక్కల కేకలు, తగాదాలు గ్రామంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని తెలిపారు. పంచాయతీ అధికారులు కుక్కలను పట్టుకునే చర్యలు తీసుకోవాలని, అవసరమైతే జంతు సంరక్షణ శాఖ సహకారంతో వాటిని శుభ్రపరచి ఆశ్రమాలకు తరలించాలన్నారు. గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని, పంచాయతీ అధికారులను వేడుకుంటూ ం "మేము ప్రతి రోజు ఈ భయంతో జీవించలేము. పిల్లల భద్రత కోసం తగిన చర్యలు వెంటనే తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. స్థానికులు వీధి కుక్కల సమస్యపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, తగిన నిధులు కేటాయించి, పశుసంవర్ధక శాఖతో సమన్వయం చేస్తూ పరిష్కార చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న సంతోష్ ఫౌండేషన్








**ములుగు జిల్లా, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న సంతోష్ ఫౌండేషన్ హీరో ఆధ్వర్యంలో ఏటూరునాగారం పట్టణంలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరం విశేష స్పందన పొందింది. ఈ శిబిరంలో మొత్తం 162 మంది రోగులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారు. కంటి చూపు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు ఈ శిబిరం ఆశాకిరణంగా నిలిచింది. వైద్యులు, వాలంటీర్లు, ఫౌండేషన్ సభ్యులు శ్రద్ధతో సేవలు అందించారు. శస్త్రచికిత్స అనంతరం రోగులు ఆనందభాష్పాలు కక్కుతూ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శబరి ఎస్పీ గారు, శివుడు ఎస్పీ గారు, ఎటూరునాగారం ఎస్ఐ రాజ్ కుమార్ గారు హాజరై సేవా కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను, సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ శబరీష్ ఎస్పై గారు మాట్లాడుతూ"కంటి చూపు మన జీవితంలో అత్యంత విలువైన వరం. చూపు కోల్పోవడం జీవనాన్నే చీకటిలోకి నెట్టేస్తుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని మళ్లీ వెలిగించాలి. సంతోష్ ఫౌండేషన్ చేసిన సేవ ప్రజలకు ఆదర్శం కావాలి," అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవకులు, యువజన సంఘాలు పాల్గొని ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న సంతోష్ ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న పొనుగోటి శ్రీనివాసరావు





**వెల్గటూర్,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లిలో గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు బుధవారం శుభ కార్యక్రమంలో పాల్గొని సంఘ ప్రశాంత్ రమ్య వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన ఆయితర వేణి భూమయ్య భాగ్యలక్ష్మి కుమారుని నిశ్చితార్థ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.

## జగదేవ్పేట ఉపాధ్యాయుల ఔదార్యము



**వెల్గటూర్,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**అనారోగ్యముతో బాధపడుతున్న గంగుల సావర్య వైద్య ఖర్చులకోసం 5000 అందజేత. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్ పేట ఎం.పి.యూపి.ఎస్. ప్రధానోపాధ్యాయులు సురేందర్ స్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రాధా కిషన్, ముజాహిద్ అలీ, సుజాత, శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న సావర్య లివర్ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న సావర్యకు వైద్య ఖర్చులకోసం 5000 రూపాయలను తల్లిదండ్రులకూ గంగుల మల్లేష్, రజితలకు అందించారు. ఉపాధ్యాయులకు మల్లేశం రజిత కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిజెపి నేత రంగు భాస్కరాచారి కుమారుడి వివాహ వేడుకకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్...



**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 29(పిసి డబ్ల్యూ న్యూస్):** బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి చిన్న కుమారుడు విశ్వ సాయి వివాహ వేడుకకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. కరీంనగర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులు విశ్వసాయి, శివానిలను ఆశీర్వదించారు.

## నవంబర్ 25 లోపు షట్టర్ల అద్దె కోసం టెండర్ ఫారం సమర్పించాలి

### - ఖమ్మం డెయిరీ ఉపసంచాలకులు రవికుమార్

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం డెయిరీ ఆవరణలో నిర్మించిన 10 రూముల షట్టర్లు అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు గాను నవంబర్ 25 మధ్యాహ్నం 3.00 గంటలలోగా టెండర్ ఫారాలు సమర్పించాలని ఖమ్మం డెయిరీ ఉప సంచాలకులు కె. రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం డెయిరీ ఆవరణలో నిర్మించిన 10 రూముల షట్టర్లు నెలసరి అద్దె ప్రాతిపదికన కనిష్టంగా నెలకు 15 వేలు (18 శాతం జిఎస్టి తో కలిపి) చెల్లించుటకు ఆసక్తి గలవారు వెయ్యి రూపాయలు చెల్లించి, టెండర్ ఫారాలు స్వీకరించి, పూరించిన టెండర్ ఫారాలను నవంబర్ 25 మధ్యాహ్నం 3.00 గంటలలోపు ఖమ్మం పాలకేంద్రం, డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నందు సమర్పించాలని అన్నారు. కలెక్టరేట్ నందు నవంబర్ 25న సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు టెండర్లను అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో తెరవడం జరుగుతుందని, వివరాలకు 9121160585, 9959877109 నందు సంప్రదించాలని ఖమ్మం డెయిరీ ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి

- అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారి పై కఠిన చర్యలు
- నవంబర్ 3 నుంచి నవంబర్ 7 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్
- పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, అక్టోబర్-29 (పిసి డబ్ల్యూన్యూస్):** గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని. అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నవంబర్ 3 నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రితీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని, ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాలని , కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలాగా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని , నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యంలో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

- బిజెపి సీనియర్ నాయకులు, స్టాచు ఆఫ్ యూనిటి ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్



**కరీంనగర్,అక్టోబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):** అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయడానికి నగర బిజెపి పశ్చిమ జోన్ బిజెపి బాధ్యులందరూ కృషి చేయాలని బిజెపి సీనియర్ నాయకులు, స్టాచు ఆఫ్ యూనిటి ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున కరీంనగర్లో బిజెపి పశ్చిమ జోన్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రధానంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఐక్యత మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 31వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్లోని తెలంగాణ చౌక్ నుండి ఈ ఐక్యత మార్చ్ ప్రోగ్రాం ప్రారంభమవుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి శ్రేణులు అందరూ పాల్గొని ప్రోగ్రాంలో సక్సెస్ చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, పశ్చిమ జూన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, ఎన్నం ప్రకాష్, బండ రమణారెడ్డి, బేతి మహేందర్ రెడ్డి, బండారు శ్రీనివాస్, తిరుమల్ రెడ్డి, కొంగల రాజిరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్..

- లెక్చరర్లకు తగు సూచనలు చేసి విద్యార్థినులకు భరోసా కల్పించారు...







**కరీంనగర్ జిల్లా 29(పిసి డబ్ల్యూ న్యూస్):** గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటన దృష్ట్యా కరీంనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నేడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి లెక్చరర్లకు సిబ్బందికి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించి విద్యార్థినులకు భరోసా కల్పించారు. కళాశాలలో వసతులపై ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యకు వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సాయంత్రం విద్యార్థినులు ఇంటికి వెళ్లే సమయంలో మెయిన్ గేటు వద్ద ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు సుడా చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు పోలీసులు మెయిన్ గేటు వద్ద పర్యవేక్షణ చేసి విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. డిఈవో గంగాధర్,ప్రిన్సిపాల్ నిర్మల, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్,లెక్చరర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థిని శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

- శ్రీ వర్షిత ఆత్మహత్య పై విచారణ జరిపించాలి..
- శ్రీ వర్షిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...







**కరీంనగర్ జిల్లా,అక్టోబర్29 (పీసీడబ్ల్యూ న్యూస్):** వంగర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న వర్షిత కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యులు మనోధర్యం కలిగి ఉండాలని, ఆత్మహత్య చేసుకున్న వర్షిత విషయంలో న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉంటుందని గంగాడి కృష్ణారెడ్డి భరోసా ఇచ్చి మాట్లాడారు. హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వర్షిత అనే బాలిక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. వంగర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న వర్షిత ఆత్మహత్య విషయంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాలను తీర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఫుడ్ పాయిజన్ లు శర మామూలుగా మారిపోయాయని ఆయన ఘాటుగా విమర్శించారు . విద్యాశాఖను చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ పాఠశాలను చక్కదిద్దాలనే ఆలోచన లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, సర్కార్ బడులు, రెసిడెన్షియల్ పాఠశాల లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆత్మహత్య చేసుకున్న వర్షిత విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పరామర్శ మండల అధ్యక్షులు రాముల కొమురయ్య, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల ప్రధాన కార్యదర్శులు మోడెపు వినయ్, పారిపెల్లి కొండాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మర్రి రవీందర్, కార్యదర్శి చిదురాల శ్రీనివాస్ రెడ్డి, యువ మోర్చాల అధ్యక్షులు నరెడ్ల చైతన్య రెడ్డి, మహిళా మోర్చాల ప్రధాన కార్యదర్శి బండారి లావణ్య,మీడియా కన్వీనర్ మూదం మధు, పట్టణ కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్,రాంపూర్ బూత్ అధ్యక్షులు మంతెన వరదేశ్వర్,గాలిబ్ కుమార్, బద్దం రాజీ రెడ్డి,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం సరఫరా సజావుగా జరగాలి

- ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో ఎం.ఎల్.ఎస్. పాయింట్ను ప్రారంభించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపు లకు సన్న బియ్యం సరఫరా సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెంలో బుధవారం ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా సకాలంలో పూర్తి చేసేందుకు ఏర్పాటుచేసిన ఎం.ఎల్.ఎస్. పాయింట్ లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, చింతకాని మండలాలకు సంబంధించి బియ్యం పంపిణీకి స్థానిక నర్తకి థియేటర్ వద్ద ఉన్న ఎంఎల్ఏ పాయింట్ ను ముత్తగూడెంకు తరలించి, బుధవారం ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవల కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి...

● 1 కోటి 50 లక్షల సిఎస్ఆర్ నిధులతో 15 రకాల వైద్య పరికరాలను అందించిన కేంద్రమంత్రి బండి సంజయ్. ● రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిని విస్మరించింది..

● జమ్మికుంట ఆసుపత్రిలో అనేక సమస్యలున్నాయి... ● జమ్మికుంట ప్రభుత్వాసుపత్రికి అవసరమైన వైద్యులను వెంటనే నియమించాలి..

● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**జమ్మికుంట,అక్టోబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పనిచేస్తున్నారని , ఆ దిశగా రూ.1 కోటి 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో 15 రకాల విలువైన వైద్య పరికరాలు సామాగ్రిని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అందించారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సిఎస్ఆర్ నిధులతో వైద్య పరికరాలను అందజేసిన నేపథ్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆస్పత్రిని సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆస్పత్రి స్థితిగతులను గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జమ్మికుంట ప్రాంతంలో పేద , మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలకు పెద్ద దిక్కుగా ఉన్న జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల కు అవసరమైన వైద్యుల కొరత ఇక్కడ తీవ్రంగా ఉందన్నారు. సరైన మందులు, ఆరోగ్య పరీక్షలు కూడా లభించలేని స్థితిలో జమ్మికుంట ప్రభుత్వాసుపత్రి ఉందన్నారు. ఇక్కడి ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు లభించకపోవడంతో జమ్మికుంట ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇక్కడి ప్రాంత ఆస్పత్రి సమస్యలను తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ జమ్మికుంట ఆసుపత్రి కి అవసరమైన వైద్య పరికరాల కొరతను తీర్చాలనే ఉద్దేశంతో, పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాల కోసం వినియోగించే విలువైన 15 రకాల వైద్య పరికరాలను అందించారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలని, ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో వివిధ విభాగాల్లో పని చేసే వైద్యుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే ఆ సమస్యను పరిష్కరించడానికి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడా నికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు

# రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులు

**విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ పై దాడి దుర్మార్గచర్య**

**సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం**

**దళితులు, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ**

**విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించిన వారు, చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికీ వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయన్నారు. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగిందని ఆరోపించారు. ఆ సంఘటన దేశం యావత్తు, ప్రపంచంలోనే ప్రజలందరూ నివ్వెరపోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉండి కేసులు పెట్టలేదు. న్యాయవ్యవస్థ కూడా సుమోటోగా కేసు తీసుకోలేదు. మానవ హక్కుల కమిషన్ స్పందించలేదు. అంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని బహిరంగంగానే చెబుతున్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించనట్లే, చట్టాలకు విలువనివ్వనట్లే అని, భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరన్నారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించాడని ఐదుగురు జడ్జిల బృందం అర్ధగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రివాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రివాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని, దళితులు ఏ స్థాయికి ఎదిగినా కూడా అవమానాలు, దాడులు, హత్యలు, జరుగుతున్నాయన్నారు. వారికి న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు, మానవ హక్కుల కమిషన్, రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ.. మా విశ్వాసాల పరంగా దాడి చేశాం.. దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం, ఎవరి మతాలు వారు వ్యక్తిగతంగా దేశంలో గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని మాత్రం అందరూ గౌరవించాల్సిందేనని స్పష్టంచేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం, చట్టాలు ఎందుకని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయ్ పై సుప్రీంకోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామన్నారు. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని విధంగా నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని, కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు చిలక నాగరాజు, గొల్లమందల ముత్తారావు, తోళ్ళ సురేష్, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కనకం జనార్ధన్, చింతిరాల నాగభూషణం, కొలికపోగు ప్రభు, సూరేపల్లి నాగేశ్వరరావు, తోళ్ళ వెంకన్న, పొట్టపింజర బాలస్వామి, పార్షపు ఇనుక, పగిడిపల్లి రవీందర్, మాదాసు వెంకన్న, లంజపల్లి భద్రం, పడిశాల నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మయ్య, చిర్రా ఉపేందర్, స్వామి, చాగంటి నరసింహారావు, రాజు, నాగేశ్వర్రావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయొద్దు

**వరద, వర్ష ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**

**అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**

**కొణిజర్ల మండలం తుమ్మలపల్లి ప్రధాన రహదారి వద్ద పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తు వరదనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు కొణిజర్ల మండలం పడిగేరు వాగు తుమ్మలపల్లి రహదారిలో ఉధృతితో ప్రవహిస్తున్న వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు ఇరువైపులా బారికేట్ లు, ట్రాక్టర్ లను అడ్డుపెట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సంసిద్ధతతో, స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ వరద అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సహాయానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువులు, వాగులు ఆలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, కొణిజర్ల తహసీల్దార్ అరుణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయవాదిని అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన చావరియా కరణ్ సింగ్...



**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 29(పిసి డబ్ల్యూ న్యూస్):** ఈరోజు ఎం.ఆర్.పి.ఎస్ కరీంనగర్ జిల్లా కోర్టు సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవైపై దాడికి ప్రయత్నించిన సంఘటనపై సమావేశం అక్టోబర్ 6, 2025న సుప్రీంకోర్టులో జరిగింది. ఏ న్యాయమూర్తికి శారీరకంగా హాని జరగనప్పటికీ, విచారణ సమయంలో ఒక న్యాయవాది బెంచ్ వైపు షూ విసిరాడు. న్యాయవాది రాకేష్ కిషోర్ దాడి చేసిన వ్యక్తి సిజెఐ అధ్యక్షత వహిస్తున్న బెంచ్ వైపు షూ విసిరాడు. సుప్రీంకోర్టు న్యాయవాదిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎం.ఆర్.పి.ఎస్ కరీంనగర్ ఇంచార్జ్ – మంద రాజి మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు – అనిల్ మాదిగ, అబీవీఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు – చావరియా కరణ్ సింగ్, ఎం.ఆర్.పి.ఎస్ విప్ దండు అంజయ్య మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ కొమ్ముల రాజమలు నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది

## తొర్రూరు పోలీస్ స్టేషన్లో సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు.

**- మానవత్వాన్ని చాటుకున్న ప్రయాణికుడు**

**- బాధితునికి సెల్ ఫోన్ అందించిన పోలీసులు**




**తొర్రూరు ప్రతినిధి, అక్టోబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదుకు నుండి ఆంధ్రాకు వెళ్లాల్సిన ఒక ప్రయాణికుడు కొన్ని పనుల నిమిత్తం తొర్రూర్ కు రావాల్సి ఉండగా ఉప్పల్ ఎక్స్ రోడ్ లో బస్సు ద్వారా తోరూర్ బస్టాండ్ చేరుకున్నారు. అతను బస్సు దిగే క్రమంలో జేబులో నుండి రుమాలు తీస్తుండగా అనుకోకుండా సెల్ఫోన్ కింద పడిపోయింది. అది గమనించని ప్రయాణికుడు మామూలుగా బస్టాండ్లోకి రావడం జరిగిందని అనంతరం చూసుకోగా సెల్ఫోల్ పోయిందని నిర్ధారించుకొని తెలిసిన వ్యక్తి ద్వారా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదును ఇచ్చారు. అదే బస్సు దిగిన మరో ప్రయాణికుడికి అక్కడే సెల్ఫోన్ కనిపించడంతో తన మానవత్వాన్ని చాటుకొని బస్టాండ్ లోని కంట్రోలర్ కి సెల్ఫోన్ అప్పగించి వెళ్ళాడని కంట్రోలర్ తెలియపరిచారు. కంట్రోలర్ ఆ సెల్ ఫోన్ ని బస్టాండ్ లో గల ఆర్టీసీ కానిస్టేబుల్ కి అప్పగించారు. బాధితుడికి ఈ విషయం తెలవక సెల్ ఫోన్ కొరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్థానిక పోలీస్ స్టేషన్ నుండి వచ్చిన కానిస్టేబుల్ అసలు విషయాలను తెలుసుకొని ఆ బాధితుడు కి బస్టాండ్లో ఫోన్ నిఅప్పగించారు. తన సెల్ ఫోన్ అప్పగించిన పోలీసులకు వెంకటేశ్వర్లు అనే ప్రయాణికుడు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో పాటించాల్సిన అప్రమత్తతపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తుఫాన్ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా మన ఖమ్మం జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. అత్యంత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు ఎవరు చేపలు పట్టడానికి వెళ్ళవద్దని కలెక్టర్ సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మొంథా తూఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలి**

**ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలి**

**ఖమ్మం నగరం, పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలలో పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తుఫాన్ కారణంగా వాగులను పరిశీలించిన అధికారులు

**తొర్రూర్ ప్రతినిధి, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తుఫాన్ కారణంగా గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు ఏమైనా ప్రమాద స్థాయి గా ప్రవహిస్తు ఉండవచ్చు అని పరిశీలించేందుకు మహబూబాబాద్ జిల్ల తొర్రూరు మండలంలోని గుర్తూరు ఈదుల వాగు, కంటాయపాలెం, చెరువు రోడ్డు వరద ముంపు పరిస్థితులను సమీక్షిస్తున్న మండల తాసిల్దార్, ఆర్ ఐ, ఎంపీడీవో, జి పి ఓ లు పరిస్థితులను పరిశీలించిన వారిలో ఉన్నారు.

# ప్రజా ఉద్యమనేత మందకృష్ణ మాదిగ


- **ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**
- **పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనసన్మానం**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సామాజిక ఉద్యమ నేత, వృద్ధులు, వికలాంగుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడే మందకృష్ణ మాదిగకు ఆయన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందజేసింది. మూడు దశాబ్దాల పాటు మాదిగ, మాదిగ ఉపకులాల రిజర్వేషన్లతో పాటు అనేక ప్రజా, సామాజిక ఉద్యమాలను నడిపి ప్రజల మన్ననలను పొందారు. గత 30 సంవత్సరాలుగా ఆయన నడిపిన ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల మద్దతుతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించి రిజర్వేషన్లను దక్కించుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగకు అందజేసిన విషయం విదితమే... కాగా మందకృష్ణ మాదిగ బుధవారం ఖమ్మం పర్యటనకు వచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన వారిని దేశద్రోహులుగా పరిగణించి కేసులు నమోదు చేయాలని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జర్నలిస్టులు మందకృష్ణ మాదిగను శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానం చేశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ కు తొలిసారి విచ్చేసిన సందర్భంగా మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాస్, సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పానకాలరావు, పెంటి వెంకటేశ్వర్లు, రామారావు, ఎస్ డి యాదగిరి, మంద వెంకటేశ్వర్లు, పూర్ణ, ఉపేందర్, సాయి, హుస్సేన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని ముంచిన 'మొంథా' తుఫాను

- తుఫాను దాటికి అతలాకుతలమైన వరంగల్ మహానగరం
- నీట మునిగిన పలు కాలనీలు, లోతట్టు ప్రాంతాలు
- నాలాల ఆక్రమనలతో రోడ్డుపైకి వర్షపు నీరు
- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన







**హన్మకొండ,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 'మొంథా' తుఫాను ప్రభావంతో నగర వ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. పలు కాలనీల్లో నివసిస్తున్న ప్రజల ఇండ్ల లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. నగరంలోని గిరి ప్రసాద్ నగర్, డీకే నగర్, లెనిన్ నగర్, బి ఆర్ నగర్, రామన్నపేట, శివ నగర్, చింతల్, ఖిలా వరంగల్, పోచమ్మ మైదాన్, డాక్టర్స్ కాలనీ, సరస్వతి కాలనీ, హంటర్ రోడ్డు సంతోషి మాత గుడి, కాశిబుగ్గ, బట్టల బజార్, కొత్తవాడ, కరీమాబాద్, తెలంగాణ కాలనీ, రంగశాయిపేట, వరంగల్ బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, అండర్ బ్రిడ్జి తదితర ప్రాంతాలన్నీ నీట మునిగాయి. మరికొన్ని ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. **ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు..** కాలనీల్లోని ప్రధాన రోడ్లు, వీధులు పూర్తిగా నీట మునిగిపోయి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వందలాది ఇండ్లలోకి వరద నీరు వచ్చి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కారణంగా అక్కడక్కడ విద్యుత్ సరఫరా నిలిపివేయడముతో ప్రజలు మరింత ఇబ్బంది పడుతున్నారు. పలు ప్రాంతాల్లో తాగునీరు, నిత్యవసర వస్తువుల కొరత ఏర్పడింది. **అధికారుల చర్యలు...** ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ బృందాలు ఉదయం నుంచి సహాయక చర్యలు చేపడుతున్నాయి. ఖిలా వరంగల్ తాహసిల్దార్ ఎండి ఇక్బాల్ మండలం పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీరు భోజనం వసతి కల్పిస్తున్నారు. సహాయక చర్యల్లో స్థానిక మిల్స్ కాలనీ పోలీస్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ పాల్గొన్నారు. ఎస్పీ శుభం ప్రకాష్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించే ప్రజలను అప్రమత్తం చేశారు. అత్యవసరంగా సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలకు తాత్కాలిక ఆశ్రయం కల్పిస్తున్నారు. అవసరం లేని సందర్భాల్లో బయటకు వెళ్లకూడదని, అధికారుల సూచనలను పాటించాలని పోలీసులు సూచించారు. అత్యవసర సహాయం కోసం అధికారులు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచారు. ఈ వర్షాలు ఇంకా కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. **నాళాల ఆక్రమణ.. నగరానికి పెనుముప్పు..** నాలాలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు వెనకాడుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ అధికారుల వైఫల్యం ప్రజలలో తీవ్ర అసంతృప్తిని పెంచింది. పలు ప్రాంతాల్లో వరద పరిస్థితిని ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, అధికారులకు ఉన్నప్పటికీ, ముందస్తు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పలు కాలనీల్లో వరద నీరు మరోసారి ముంచెత్తడం వల్ల ప్రభుత్వం, మున్సిపల్ అధికారుల తడబాటు స్పష్టం అవుతోంది. కాలనీల్లో డ్రెయినేజి, సైడ్ కాలువలు ఇరుకుగా ఉండడం, వర్షం సమయంలో నీరు బయటికి చేరలేక ప్రవాహం ఉధృతంగా పెరుగుతుంది. గతంలో కూడా ఇలాంటి వరదలు రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడినప్పటికీ, స్థిరంగా శాశ్వతంగా పరిష్కారం కనుగొనడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రజలు ఇలాంటి సమయంలో అధికారుల సహాయాన్ని ఆశిస్తూ వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సహాయ కేంద్రాలు తక్కువగా ఉండటం, సమాచార లోపం కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా నగరాన్ని వరద ముంపు నుంచి రక్షించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# నేడు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన జిల్లా కలెక్టర్

**తొర్రూర్ ప్రతినిధి,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు, పాఠశాలలు, కాలేజీలు, నేడు అనగా 30, సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ అండ్ డిస్టిక్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఒక ప్రకటనలో వెళ్ళిపోయారని మహబూబాబాద్ డిపిఆర్ఓ ఒక ప్రకటన ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు.

# తుఫాను బీభత్సం – అకాల వర్షంతో అపార నష్టం

- **నీట మునిగిన కాలనీలు**
- **నేల రాలిన పంటలు**








**హన్మకొండ,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తుఫాను బీభత్సం సృష్టించింది. అకాల వర్షంతో సామాన్యులకు అపార నష్టం కలిగింది. మొంథా తుఫాన్ తీవ్ర స్థాయిలో ప్రభావం చూపడంతో బుధవారం ఉదయం నుండి దాదాపు పది గంటలుగా దంచి కొడుతున్న వర్ష ప్రభావంతో వరంగల్ ఉమ్మడి జిల్లాలో భారీగా నష్టం వాటిల్లింది. అధిక వర్ష పాతంతో రోడ్లపై నీరు ప్రవహిస్తూ కాలనీలు మునిగి పోయాయి. పంటలు నీటిలో మునిగి పోయాయి. **బస్టాండ్ వద్ద ప్రయాణికుల తిప్పలు** హనుమకొండ బస్ స్టాండ్ ప్రాంగణం పూర్తిగా నీటిలో మునిగి పోయింది. దీంతో స్టేడియం నుండి బస్ స్టాండ్ వైపు వరద కారణంగా బస్సుల రాక పోకలు నిలిపి వేశారు. ఇటు అశోక జంక్షన్ నుండి బస్సులు వచ్చే అవకాశం లేక ప్రయాణికులు అవస్థలు పడ్డారు. చిన్న పిల్లలు, లగేజి తో వరదలో ఈదుకుంటూ బస్ స్టాండ్ చేరుకున్నారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. **వరద నీటిలో మునిగిన తహసీల్దార్ కార్యాలయం** హనుమకొండ తహసీల్దార్ కార్యాలయం లోకి భారీగా చేరిన వరద నీరు చేరుకుంది. అధికారులు కార్యాలయ సిబ్బంది నానా ఇబ్బందులు పడ్డారు. కార్యాలయంలోకి నీరు చేరటంతో రికార్డు రూమ్ నీళ్లలో మునిగి పోయింది. సిబ్బంది ఆఫీస్ నుండి బయటికి రావటానికి తీవ్ర ఇబ్బంది పడ్డారు. కార్యాలయంలో ఉన్న బైక్ లు, కార్లు నీళ్లలో మునిగిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. సహాయక చర్యల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. **అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశాలు** వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలని జిల్లా అధికారులను మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేస్తూ క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయా లన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పారిశుద్ధ్య ఆరోగ్య సమస్యల పరంగా మరింత క్లిష్టమైనవి అని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి గాని జిల్లా కలెక్టర్ల దృష్టికి గాని తీసుకురావాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. **అత్యవసర సహాయం కొరకు** ప్రజలు వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టరేట్ 1800 425 3424, 9154225936, 1800 425 1115 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 1800 425 1980, 9701999676 , విద్యుత్కు సంబంధించిన సమస్యలను పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో 1800 425 0028 ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని సురేఖ కోరారు.

# డ్రైవర్లు ఎవరూ సాహసోపేత నిర్ణయాలు తీసుకోవద్దు

- టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్
- భారీ వర్షాల నేపథ్యంలో ఆర్టీసీ అప్రమత్తం



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రయాణికుల భద్రత కోసం టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ అన్ని డిపో మేనేజర్లకు బుధవారం తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల కారణంగా రహదారులపై నీరు నిల్వ ఉండడం, వాగులు, కాలువలు, కల్వర్టుల వద్ద నీటి ప్రవాహం పెరగడం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, కల్వర్టుల వద్ద బస్సులను నడపకూడదని, అక్కడ ఉన్న పోలీసు, రెవెన్యూ అధికారుల సూచనల మేరకే వాహనాలను ముందుకు పంపాలని సూచించారు. అవసరమైతే బస్సులను పక్కకు ఆపి ప్రయాణికులను సురక్షితంగా నిలపాలని తెలిపారు.డ్రైవర్లు ఎవరూ సాహసోపేత నిర్ణయాలు తీసుకోకూడదని హెచ్చరిస్తూ, ప్రయాణికుల భద్రతే ప్రధానమని సరిరామ్ స్పష్టం చేశారు.

# దేశ విముక్తికి ప్రతిఘటన పోరాటమే సరైన మార్గం

- నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలు జరుపండి
- న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి కోసం అనేక పోరాటాలు చేసి తమ విలువైన ప్రాణాలను దేశ ప్రజలకు అర్పించిన ఎంతోమంది అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోవటం కొరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుంచి 9 వరకు వర్ధంతి సభలు నిర్వహించాలని పిలుపునిస్తుంది. అందులో భాగంగానే ఖమ్మం జిల్లా వ్యాపితంగా గ్రామ గ్రామాన వర్ధంతి సభలు జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుధాన్ని చేతబట్టి, సాయుధంగా ముందు నడిచి శత్రువు తుపాకీ తూటాలకు గుండెను ఎదురొడ్డి నిలిచి తమ నెత్తురుతో ఎర్రజెండాకు మరింత ఎరుపునద్దినోళ్లు. అని వారి ఆశయ సాధనలో ప్రతి సంవత్సర%శీ% వర్ధంతి సభలు నిర్వహించుకొని, స్మరించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కామ్రేడ్ చండ్రాపుల్ల రెడ్డి, తరిమెల నాగిరెడ్డి, చారు మంజుందర్, పైల వాసుదేవరావు, నీలం రామచంద్రయ్య, రాయల సుభాష్ చంద్రబోస్, ఎల్లన్న, లింగన్న, బాటన్న, మురళి, గణేష్, విక్రం, ముక్తార్ పాషా, దొరన్న, బాటన్న, అందరికి పేరు పేరున న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ తరుపున విప్లవ జోహార్లు అర్పిస్తుందని, వీరి త్యాగం వెల కట్టలేనిదని, దోపిడీ, రాపిడి, పిడన, కులం, మతం, అంతరాలులేని సమ సమాజంకోసం ప్రతిఘటన పోరాటమే నిజమైన మార్గం అని, వారి ఆశయాలు కొనసాగించాలని, వారి ఆశయాన్ని ముందుకు తీసుకుపోవాలంటే జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన వర్ధంతి జరపాలని పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు.

# మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- నాణ్యతతో కూడిన పనులు చేపట్టి పూర్తి చేయాలి
- పనులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు రిటైర్డ్ ఐఏఎస్



**ములుగు అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాంగణం పనులు, పలుచోట్ల చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గుత్తేదారులు సమయానికి అన్ని పనులను పూర్తి చేయాలని, ఆయా పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యత లోపించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మేడారం అమ్మ వాళ్ళని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని, ప్రస్తుతం చేస్తున్న పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఆర్డీఓ వెంకటేష్, ఆర్ ఆండ్ బి, పి ఆర్, ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు,అధికారులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని పౌల్ట్రీ రైతుల ఆస్తి పన్ను బకాయిల రద్దు పట్ల హర్షం

- తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పాతూరి వెంకటరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించిన పౌల్ట్రీ రైతులు



**షాద్ నగర్,అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో గల పౌల్ట్రీ రైతులకు విధించిన ఆస్తి పన్ను బకాయిలను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో ను తీసుకురావటం పై షాద్ నగర్ పౌల్ట్రీ రైతులు తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పాతూరి వెంకటరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలుసుకుని శాలువా ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పాతూరి వెంకటరావు మాట్లాడుతూ... 80 వ దశకంలో సుమారు 200 కుటుంబాలు అప్పటి చటాన్ పల్లి గ్రామ పంచాయతీలో పౌల్ట్రీ ఫారాలను నెలకొల్పుకుని జీవనం సాగిస్తూ వస్తున్నారని, అప్పట్లో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో కోడా పౌల్ట్రీ లకు ఆస్తి పన్ను మినహాయింపు ఉండేది అని అన్నారు. అప్పటి కాంగ్రెస్ కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం షాద్ నగర్ ను మున్సిపాలిటీ గా మార్చి చటాన్ పల్లి గ్రామాన్ని మున్సిపాలిటీ లో విలీనం చేయటం జరిగింది అని , అప్పటి నుండి మున్సిపల్ అధికారులు ఎవరితో సంప్రదించ కుండా ఇష్టానుసారం గా ఆస్తి పన్ను కట్టాలని రైతులపై ఆస్తి విధిస్తూ, కట్టాలని వత్తిడి చేస్తూ వచ్చారు అన్నారు.. దీనిపై పౌల్ట్రీ రైతుల తరుపున ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్న మంత్రులను కలసి విన్నవించటం, తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి, కేటీఆర్, ఈటెల రాజేందర్ మరియు ఎంపీ రంజిత్ రెడ్డి లను అనేక మార్లు కలవటం రైతుల బాధలు చెప్పటం, ఇలా నిరంతరం పోరాడటం వల్ల అప్పటి కేసీఆర్ ప్రభుత్వం 2021 లో రాష్ట్ర వ్యాప్తంగా పౌల్ట్రీ లకు సంబంధించిన అన్ని రకాల పన్ను లు రద్దు చేస్తూ జీవో ను విడుదల చేయటం జరిగిందని అన్నారు. కానీ ఆనాటి మున్సిపల్ అధికారులు కావాలని బకాయిల పేరుతో రైతుల పై కోర్టు లో కేసులు వేసి రైతులను ఇబ్బందులకు గురి చేయటం జరిగిందని , దీనిపై కోర్టులో పోరాడుతూ, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న రాష్ట్ర పీఏసీ ఛైర్మన్ ఆరేకపూడి గాందీ సహకారంతో, ముఖ్య మంత్రి ప్రధాన సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి లను కలవడం వారి కృషితో, స్తానిక ఎమ్మెల్యే శంకరయ్య సహకారంతో రైతుల సమస్యను మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి, రైతులపై ఉన్న ఆస్తి పన్ను బకాయిలను రద్దు చేస్తూ జీవో తీసుకురావడం ఆనందదాయకం అన్నారు. రైతులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వేంనరేందర్ రెడ్డి కి, అన్ని రకాలుగా మాకు అండదండలు అందిస్తూ, మా వెన్నటి ఉన్న అరెకపూడి గాంధీ కి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి మరియు స్తానిక ఎంఎల్ఏ శంకరయ్యకు పౌల్ట్రీ రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు గుదే వసంతరావు, మక్కాపాటి మల్లేశ్వర రావు, కొర్రపాటి శ్రీనివాస రావు, మలినేని సాంబశివ రావు, కొడాలి సురేష్, మలినేని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ

- మిర్యాలగూడ పట్టణ డి.ఎస్.పి శ్రీ రాజశేఖర రాజు
- రక్తదానం మనిషి చేయగల అత్యుత్తమ సేవ








**మాడుగులపల్లి/అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :**పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ డి.ఎస్.పి శ్రీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో . మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి నందు బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పలు మండలా ఎస్సైలు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ, రక్తదానం చేయడం అత్యంత మాతరమైన సేవ. ఒక యూనిట్ రక్తంతో ముగ్గురు ప్రాణాలను రక్షించగలమననే సత్యాన్ని మనందరం గుర్తుంచుకోవాలి. పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవ సందర్భంలో ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయడమే కాకుండా అమరవీరుల త్యాగాలను స్మరించడంమన్నది కూడా మన బాధ్యత అని అన్నారు . అలాగే పోలీసు సిబ్బందితో ప్రజలు విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలందరూ తరచూ రక్తదానం చేయాలని అదే మనిషి చేయగల అత్యుత్తమ సేవలలో ఒకటని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్, రూరల్ ఎస్ఐలతో పాటు రూరల్ సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొని రక్తదానం చేయడం జరిగినది.

# చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం

- ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి...

భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం




**షాద్ నగర్, అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు శీలం శ్రీకాంత్ మరియు బీఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు. ఈ రోజు బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది..వేంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# అకాల వర్షానికి ఆగమైన రైతన్న

- వర్షం నీటిలో మునిగిన వడ్ల కుప్పలు





**రామన్నపేటఅక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రామన్నపేట మండల వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు ఆగమైనారువాన దేవుడా ఇక చాలును మా రైతులకు ప్రతాపం అని వేడుకుంటున్నారు సూరారం గ్రామంలో దోమల పెద్ద ముత్తయ్య దాసరి సతీష్చిట్టబోయిన అంజయ్య ఇతర రైతుల వడ్ల రాశులు మునిగినాయి మండల వ్యాప్తంగా రైతులు వారి వడ్ల రాశులు మొలకెత్తడంతోదిక్కుతోచని స్థితిలో ఉన్నారు

# కేసీఆర్ సార్ చేసిన అభివృద్ధితో సునీతమ్మనే గెలుస్తుంది

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

ఎల్లారెడ్డి గూడలో మాగంటి సునీతమ్మ ఎన్నికల ప్రచారం

పాల్గొన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**షాద్ నగర్, 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి గెల్పిస్తామని ప్రజలే స్వచ్ఛందంగా చెప్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో మాగంటి సునీతమ్మ ఇంట్టింటి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రచారంలో మాజీ కార్పోరేటర్ మహేష్ యాదవ్, భూత్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించిన, విక్రయించినట్లు తెలిసిన చట్టపరంగా కఠినమైన చర్యలు: సిడిపిఓ రేఖల మమత

## - లింగ వివక్షత చూపకూడదు

**మిర్యాలగూడ అక్టోబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మిర్యాలగూడ( యూ) ప్రాజెక్ట్ పరిధిలోని ,గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని మొదట పాప పుట్టి, రెండవసారి గర్భిణీ గా ఉన్న లబ్ధిదారురాలు ఇంటికి సీడీపీఓ మమత వెళ్లి గృహ సందర్శన చేయడం జరిగింది. ఈ గృహ సందర్శనలో భాగంగా సీడీపీఓ మేడమ్ మాట్లాడుతూ.. ఆ గర్భిణీ స్త్రీ కి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, బ్లడ్ శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు.అదేవిధంగా బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టించాలని వివరించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో అనేక రకాల శిశు విక్రయాలు జరుగుతున్నాయని, అది తీవ్రమైన నేరమని, ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించినా, విక్రయించినట్లు తెలిసినా చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయని వివరించడం జరిగింది. అదేవిధంగా పుట్టేవారు పాపైనా, బాబు అయినా సమానంగా చూడాలని.. లింగ వివక్షత చూపకూడదని వివరించడం జరిగింది. ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిందని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.సెక్టార్ సూపర్వైజర్ : నజీమా బేగం మొహ్మద్.బ్లాక్ కో ఆర్డినేటర్:కవిత.అంగన్వాడీ టీచర్: అరుణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

